206118901

విలువలేని యినుపపెట్టె యీ దేహంబు
పెట్టిలోన నగలు పెట్టినట్లు
దేహమందు ఆత్మదేవుడుండెను సుమీ

పెట్టె ప్రధానము కాదు. లోపల పెట్టే విలువ కలిగిన వస్తువుల నిమిత్తమై యీపెట్టెను మనం కాపాడుకోవలసి వస్తుంది. జీవితం చాలా విలువైనది. చాలా పవిత్రమైనది. జీవించ తగినది. ఇట్టి మానవ జీవితాన్ని యే విధముగా మనం నడుపుకోవాలి. ఏవిధముగా మనం పోషించాలి. ఏవిధముగా మనం జీవించాలి అనే సత్యాన్ని యీనాడు మానవుడు విస్మరించాడు. దేహసంబంధమైన సుఖశాంతులు, భోగభాగ్యములు నిమిత్తమై మానవుడు ప్రాకులాడుతున్నాడే గాని ఆత్మసంబంధమైన సద్గుణములను, సదాలోచనలను, సచ్చింతనలు, సత్ప్రవర్తన నిమిత్తము యేమాత్రము యోచించటం లేదు.

విద్యార్థులారా! మొట్టమొదట మనం నేర్చుకోవలసింది what is the purpose of life? ఈ జీవితం యొక్క వుద్దేశ్యం ఏమిటి?

ఆహార నిద్రాభయ మైథునాని సామాన్యమేతత్పశుభిర్నరాణాం
జ్ఞానం నరాణామధికం విశేషః జ్ఞానేన శూన్యాః పశుభిస్సమానః

మానవునకు, పశుపక్ష్యాది మృగాదులకు ఆహార నిద్ర భయము, ఆకలి యీ desires సామాన్యంగా వుంటాయి. ఇంక మానవుడు 'జంతూనాం నరజన్మ దుర్లభమ్' ఈ మానవ జన్మ దుర్లభం అనుటలో యేమిటి వుద్దేశ్యము? ఇక్కడ జ్ఞానమే మనిషికి చాలా విలువైనది. చెఱుకు గడ, వెదురు కఱ్ఱ రెండూ చూడటానికి ఒక్కలాగనే వుంటాయి. కాని sugar cane లో juice కి వెల యిస్తారు. ఈ bamboo stick కి పొడుగు, లావుకి వెలయిస్తారు. మనిషికి ఎక్కడ విలువ? కేవలం ఆకారానికి అందానికి ఒడ్డు పొడుగు, లావు దీనికి కాదు విలువ. కాని మానవుని గుణమునకు విలువ. కాని యీనాటి మానవునిలో గుణమనేది శూన్యమై వుంది. అది లేకపోవటం చేతనే మానవుడు మానవుడనిపించుకోలేకపోతున్నాడు

ఆకార మానవుని వలన లోకానికేమాత్రం వుపయోగం లేదు. ఆచార విచార మానవులు కావాలి. ఎన్ని గ్రంథములలో చదువుతున్నాము. ఎన్ని విషయాలో మనము తలలో చేర్చుకుంటున్నాము. చేర్చుకుని ప్రయోజనం యేమిటి? ఒక చిన్న ఉదాహరణము. పెద్ద లైబ్రరీ రూముకి వెళ్లారు. ఆ లైబ్రరీ రూమ్‌లో ఎన్ని గ్రంథములో వుంటున్నాయి. ఎన్ని విషయములో వుంటున్నాయి కాని ఆ భవనానికి యేమాత్రం ఆ గ్రంథముల విషయం తెలియదు. లైబ్రరీ రూమ్‌ని యేదైనా question వేస్తే ఒక్కదానికైనా జవాబు చెప్పదు. అదే విధముగా మన brain పెద్ద లైబ్రరీ రూము అయిపోయింది. లోకములో విషయాలన్నీ చేర్చుకుం

206118902

ఉన్నాము. కానీ అనుభవములో చూస్తే మాత్రము యే మాత్రం మనకర్థం కావటం లేదు. కనుక మానవత్వంలో వుండిన ఒకటి రెండు విషయాలైనా ఆచరణలో పెట్టినప్పుడే మనకు ఫలితము లభిస్తుంది. ఆచరణ లేనటువంటివి ఎన్ని తెలుసుకున్నా యేమి ప్రయోజనం? నేను అప్పుడప్పుడు చెబుతూ వుంటాను

పంట పండని భూమి పది ఎకరము లేల
కొంచెమైనను చాలు మంచి భూమి.

అదే విధముగా వుపయోగకరమైన విషయాలు ఒకటి రెండు మనం తెలుసుకుంటే చాలు.

జీవితం చాలా విలువైనది. అందులో మానవ జీవిత మనేది మరింత ఉత్కృష్టమైనది. సౌశీల్యమైనటువంటిది. అట్టి మానవతా జీవితాన్ని మనం వ్యర్థం చేసుకోరాదు. పునరపి మరణం పునరపి జననం అనేది లేకుండా చూచుకోవాలి. ఒక్కసారి యీ జగత్తుకు మనం వచ్చాము. ఈ జగత్తులో వున్న విషయాలన్ని చక్కగా తెలుసుకున్నాము. ఇంక చాలు యీ జగత్తు. ఆ విధమైన సంతృప్తి యీ మానవునిలో అభివృద్ధి కావాలి. తిరిగి రావటం, తిరిగి చూడటం... యీ విధమైన జీవితం అర్థం లేని జీవితం. ఈనాడు ఒక న్యూస్ పేపరు వచ్చింది. ఈ న్యూస్ పేపర్ బాగా చదివాము. Tomorrow అది waste paper అయిపోయింది. waste paper తిరిగి చూడటం అనేది ఎంత waste. కనుక యీ జగత్తంతా ఒక న్యూస్ paper లాంటిది. ఒక్కసారి యీ news paper ని చదివేశాము, next అది ఒక waste paper. ఆ waste paper భావమే వైరాగ్యము. ఎంత కాలం చూసినా యింతే కదా! ఎన్ని వర్షములు మనము అనుభవించినా యింతే కదా. Ocean లో వుండే ఒక్క drop water ని మనం నాలుక పైన వేసుకుంటే ఎంత రుచియో ocean అంతా అదే రుచి. కనుక ఒక్కసారి మనము అనుభవిస్తే చాలు యీ జగత్తు. కనుక యీ జగత్తు యొక్క తత్త్వమును మనం అర్థము చేసుకోవాలి.

మన చదువులు సంధ్యలు యివన్నీ ఒక జీవనోపాధి నిమిత్తమై గావించాలి. ఈనాటి బాల బాలికలే భవిష్యత్తులో పౌరులు. ఈ పౌరుల యొక్క ప్రవర్తనలే దేశము యొక్క మంచి చెడ్డలు. దేశమంటే ఒక రూపమైనది కాదు. మానవ సమాజము యొక్క ప్రవర్తనలే దేశము యొక్క మంచి చెడ్డలకు మూల కారణం. కనుక దేశము యొక్క మంచి చెడులన్నీ విద్యార్థుల యొక్క తలవ్రాతపై ఆధారపడి వుంటుంది. ఈనాటి students మంచి వారైతే దేశము మంచిదిగా వుంటుంది. ఈనాడు దేశము సరిగా లేదంటే విద్యార్థులు మంచిగా లేరని అర్థము. కనుక మనం దేశము యొక్క కళ్యాణాన్ని, దేశము యొక్క శ్రేయస్సును ఆశించేవారుగా విద్యార్థులు తయారు కావాలి. సమాజము యొక్క శ్రేయస్సు విద్యార్థుల లక్ష్యముగా వుండాలి. కేవలం స్వార్థ స్వప్రయోజనాలతో నిండి వుండరాదు. ఈ స్వార్థమనేదానిని నాశనం చెయ్యాలి. స్వప్రయోజనాన్ని మర్చిపోవాలి. సమాజ క్షేమాన్ని దృష్టిలో వుంచుకోవాలి. అదియే విద్యార్థులు ముఖ్యంగా తెలుసుకోవలసిన విషయం.

ఈనాటి చదువులన్న కూడా కేవలం తెలివితేటలనే పెంచుతున్నాయి కాని

206118903

గుణమును పెంచటం లేదు. ఈ తెలివితేటల వలన వచ్చిన ప్రయోజనం ఏమిటి? ఈ తెలివితేటలను యుక్తిగా ప్రవేశపెట్టి తద్వారా భుక్తిని సంపాదించుకుంటున్నారు. కాని యిది మనకు ప్రధానము కాదు. ఒక జానెడు పొట్ట నింపుకునే నిమిత్తమై యిన్ని శ్రమలు పడవలసిన అవసరము యేమిటి?

జానెడు పొట్ట నింపుకొన చిక్కుల నొందుచు కోటి విద్యలన్
పూనిక మీర నేర్చి పరిపూర్ణ సుఖంబును పొందలేక యీ
మానవ జాతి దుఃఖముల ప్రగ్గగనేటికి శ్రీ పరాత్పరున్
ధ్యానము చేయు భక్తులకు దారిని చూపక యున్న మానవా!

పుస్తకముల్ పఠించితిని పూర్తిగ జూచితి సర్వశాస్త్రముల్
నిస్తులమైన విద్యలను నేర్చితి నంచును గర్వమెందుకో
హస్త యుగంబు మోడ్చి పరమాత్ముని భక్తితో కొల్వలేని ఈ
ప్రస్తుత విద్యలన్నియు తిరంబులు నిష్ఫలమౌను మానవా!

పుస్తకము మస్తకము ఒకటిగా వుంటున్నాయి. పుస్తకములోనిదంతా మస్తకంలో చేర్చటం, మస్తకములోనిదంతా పుస్తకంలో చేర్చటం. ఇదే ఒక విద్య అయిపోయింది. గ్రంథములో వున్నదానినంతా కంఠస్థము చేయటం. ఈ కంఠస్థము చేసినదానిని examination hall కి పోవటం ఆ paper లో గుమ్మరించటం. తిరిగి empty head తో యింటికి రావటం. కడకు you become empty headed. ఈ empty head తో మనం యేమి చేయగలము. మన head ను సద్గుణములతో నింపుకోవాలి. అప్పుడే జీవితం సార్థకమవుతుంది.

ఏమి లేని బుర్రలోన
ఏమైనను చేర్చవచ్చు
ఏమేమో నిండియున్న
తలబుర్రది ఖాళీ యగునా
తలబుర్రది ఖాళీ గాక
ఇల సుకృతము నింప నగున!

కేవలము చదువుకుంటున్నావంటే యీ చదువు నిజమైన చదువు కాదు.

పుట్టపై మర్దించిన పాము మరణమొందునా?
తనువును తా దండించిన విషయ భోగములణగునా?
ఆకలి దప్పులు మానినంత ఆత్మజ్ఞాని తానగునా?
తానెవరో తెలియకున్న తత్త్వజ్ఞుడు తానెట్లగు?

నేను ఎవరు అనే విషయాన్ని గుర్తించాలి. అనగా నేను ఫలానా వాడిని అని నీ పేరు పెట్టి పిల్చుకుంటున్నావే గాని నీవెవరు? నా పేరు యిది. ఈ పేరు ఎవరు పెట్టారు. Parents పెట్టారు. ఈ దేహము ఎవరిచ్చారు. Parents ప్రసాదమే యిది. కానీ నీవెవరు?

నా పేరు ఇది. ఈ పేరెవరు పెట్టారు? తల్లితండ్రులు. ఈ దేహమెవరిచ్చారు? Parents ప్రసాదమే ఇది. కాని నేనెవరు? ఈ దేహము నేను కాదు. ఈ మనసు నేను కాదు. ఈ బుద్ధి నేను కాదు. ఈ చిత్తము నేను కాదు. ఈ అంతఃకరణ నేను కాదు. కాబట్టి ఇవన్నీ నావి. నావి. my mind my బుద్ధి, my చిత్తము. But who am I a question. నీవు ప్రత్యేకంగా వున్నావు. అదే నీ omnipresent ఆత్మ. ఈ ఆత్మయే body లో, మనసులో, బుద్ధియందు, చిత్తమునందు, అంతఃకరణయందు అన్నింటియందు ఇది ఒక ప్రజ్ఞాన స్వరూపమై వుంటున్నది. అదే constant Integrated awareness. అది మనమై వుంటున్నాము. దీనినేమాత్రం త్రుంచటానికి వీలుకాదు. చలించటానికి వీలుకాదు. ఇదే consciousness. ఈ consciousness నుండి conscience వచ్చింది. కాని conscious నుండి consciousness వచ్చింది. ఈనాడు ప్రతి మానవుడు కూడా conscious లో వున్నాడు గాని consciousness గురించి యోచించటం లేదు. conscious కు two senses. అవియే the one you think you are. That is conscious. The one others think you are that is conscience. The one you really are that is consciousness. ఇదే మనం తెలుసుకోవలసినది. That is light. I am in the light - This is conscious. The light is in me అది conscience. I am the light. ఇది consciousness. దీనినే బైబిల్ లో I am the messenger of God. You are all messengers; not misingers. messengers means భగవంతుని దూతలు. భగవంతుని విషయమును లోకమునకు చాటె నిమిత్తమై వచ్చిన ప్రతివాడూ ఆ సత్యమును గుర్తించాలి. కనుకనే మొట్టమొదట messenger. messenger అనగా God seperate తాను seperate. I am the messenger of God. కాని నేను దేని కోసం వచ్చాను? God యొక్క విషయాన్ని బయట చాటె నిమిత్తమై వచ్చాను. God తత్త్వాన్ని గుర్తించినప్పుడే నేను ఆ message ని చక్కగా పెంచవచ్చును అని విచారణ చేశాడు. అంతా సాధన చేసి కడపటికి no, no.. I am the son of God అన్నాడు. Son of God అంటే relationship చేరిపోయింది. Father and son relation. father బింబము son ప్రతిబింబము. Reaction, reflection, Resound. అంతా father యొక్క ఇది. క్రమక్రమేణా I and my father are one. That is consciousness.

దీనినే వేదాంతిక పరిభాషలో అద్వైతము, ద్వైతము, విశిష్టాద్వైతము అద్వైతము చాలా ప్రధానమైనది. ఇందులోపలనే విశిష్టాద్వైతము, ద్వైతము చేరి వుంటాయి. కనుక ఏది అద్వైతము? దీని కొక చిన్న example. Here is milk. ఈ milk ని తోడు వేసి curd గా చేసుకున్నాము. తరువాత దానిని చిలికినాము. దానిలో butter వచ్చింది. butter ని వేరు చేశాక మజ్జిగ వచ్చింది. కాబట్టి milk నుండి butter, buttermilk వచ్చింది. ఏ butter ఏ butter milk నుండి వచ్చిందో ఆ butter ఆ butter milk లో లీనం కావటానికి వీలు లేదు.

ఏ milk నుండి వచ్చిందో ఆ milk లో తిరిగి చేరదు. ముక్కలు ముక్కలుగా చేసినాగాని అలాగే
నిలుస్తుందిగాని merge కాదు. కనుక యీ అద్వైతము నుండే వచ్చింది యీ విశిష్టాద్వైతమనే
butter. ఈ విశిష్టాద్వైతమనే butter చేరాక ద్వైతమనే butter milk మిగిలిపోతుంది. కా
బట్టి butter, butter milk రెండు milk నుండే వచ్చాయి. కాబట్టి milk అద్వైతము. butter
విశిష్టాద్వైతము. butter milk ద్వైతము. అన్నీ చేరి ఒకే గమ్యము. దీనిని మరొ చక్కగా చూస్తాం
చాలా. మనం హాలిడేస్ లో ట్రైన్ లో ప్రయాణానికై పోతున్నారు. ఒకరు 1st class ticket తీసుకు
న్నారు. ఒకరు second class ticket తీసుకున్నారు. ఒకరు third class ticket తీసు
కున్నారు. కాని 3rd class ticket తీసుకున్నవాడు కూర్చోవటానికి seat లేక చాలా కష్టపడుతు
న్నాడు. second class ticket వానికి కొంత place దొరికింది. 1st class ticket వాడు మంచి
comfortable గా వుంటున్నాడు. ఈ comfort, discomfort అంతా ఎంతసేపు. Travel చేసేం
త వరకే. station వచ్చేంతవరకే. ఈ journey లో కొంత శ్రమపడవలసి వస్తుంది. కాని యీ
journey అటువంటిది మన life. కష్టములు, నష్టములు, దుఃఖములు, విచారములు అన్నీ
వస్తుంటాయి. ఈ టికెట్టువల్ల నాకీ శ్రమ వచ్చింది. First class ticket తీసుకుని వుంటే నాకే
శ్రమ వచ్చేది కాదు కదా!. ఈ 1st class Gods grace. కాబట్టి ఆ Gods grace ఎలా వస్తుం
ది. మనం సాధన చేస్తేనే ఆ grace అనేది వస్తుంది. నీవు టికెట్టు డబ్బు ఇస్తేనే కదా నీకు టి
కెట్టు ఇస్తాడు. ఏదైనా షాపుకి వెళ్ళి మనం ఒక ఐదు రూపాయలు వాడి ముఖాన కొడితే వాడొక
hand kerchief మన ముఖాన కొడ్తాడు. ఏదైనా ఒకటి ఇస్తేనే యింకొకటి పొందగలము.
ఒకదానిని త్యాగము చేయకుండా రెండవదానిని పొందటానికి వీలులేదు. దుర్గుణాములు మనం
త్యాగం చేసినప్పుడే సద్గుణాములు మనం అందుకోటానికి వీలవుతుంది. అశాంతిని మనము త్యా
గము చేస్తేనే శాంతిని పొందటానికి వీలవుతుంది.

ఇంకొక ఉదాహరణ. ఇప్పుడు మన ప్రయాణాలెలావున్నాయంటే, కర్మమార్గము
ఉపాసనా మార్గము, జ్ఞాన మార్గము. ఇది ఎలావుందంటే. మనము train లో travel చేస్తు
న్నాము. బెంగుళూరు లో యెక్కి బాంబాయి పోవాలనుకున్నాము. ordinary train లో ఎక్కి
తే గుంతకల్ లో train మారాలి. మన లగేజీ అంతా తీసుకొని మనం train మారాలి. ఇంకో
train మనం catch చేయాలి. ఈ శ్రమంతా పడవలసి వస్తుంది. కర్మ మార్గంలో. కర్మమార్గము
ordinary train travel. ఇంక భక్తి మార్గము ఎలాంటిదంటే through carriage.
ఈ carriage మధ్యమధ్య యింకొక train కి attach చేస్తారు. అయితే మనం మారనక్కర
లేదు. ఐతే through carriage మనకు seat చిక్కాలి. through carriage వాడే తీసు
కునిపోయి యింకొక దానికి అతికిస్తాడు. అది భక్తి మార్గము. through train అది జ్ఞాన మార్గ
ము. through carriage భక్తి మార్గము. ordinary train travel కర్మ మార్గము.
కనుక మనం యీ జ్ఞానము, భక్తి, కర్మ యీ మూడింటి యందు చేరే గమ్యం ఒకటే. ఐతే మ
ధ్యలో కొన్ని శ్రమలకు మనము ఓర్చుకోవలసి వస్తుంది. కొన్ని బాధలను మనము ఎదుర్కో

206118906

వలసి వస్తుంది. ఆ ఎదుర్కోటానికి కొంత ధైర్య విశ్వాసాలు మనకు వుండాలి. ఆ విశ్వాసమే self confidence. ఈ self confidence వున్నప్పుడే self satisfaction. ఈ self-satisfaction వచ్చినప్పుడే self sacrifice. ఈ self-sacrifice చేసినప్పుడే selfrealisation. మొదట self confidence నుంచి నీవు start కావాలి. confidence లేకపోతే దేనినీ మనం సాధించలేము. కనుక మొట్టమొదట faith, faith. faith in yourself is faith in God. This is the secret of greatness. ఇది మీరు తెలుసుకోండి.